ప్రజాశక్తి
బుధవారం 11 సెప్టెంబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





మద్దతు ధరకు ధాన్యం కొనుగోళ్లు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :ధాన్యం కొనుగోళ్లలో రైతులు నష్టపోకుండా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర తక్కువ కాకుండా ధాన్యాన్ని విక్రయించుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఒ. ఆనంద్ పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో రైతులు, ధాన్యం బ్రోకర్లు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ బయట రాష్ట్రాల వారు జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో స్థానికంగా ఉన్నటువంటి బ్రోకర్లు కుమ్మక్కై ఇతర రాష్ట్రాల బ్రోకర్లను రానీయకుండా చేసి, ధర పతనానికి కారణమైతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత , రైతు సంఘాల నాయకులు ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

నెల్లూరు కార్పొరేషన్‌లో కమిషనర్ సంతకం పోర్జరీ కేసులో మేయర్ స్రవంతికి ఎదురుదెబ్బ తగిలింది. తనకు, తన భర్తకు ఎలాంటి సంబంధమూ లేదంటూ చెప్పినా ఆమె భర్త జైలుకు వెళ్లారు. మూడు నెలల నుంచి బెయిల్ కోసం ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. హైకోర్టు, సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. చివరికి మంగళవారం నెల్లూరులోని కోర్టులో లొంగిపోయారు. 14 రోజులు రిమాండ్ విధించారు. మూడు నెలల నుంచి ఈ కేసు కొనసాగుతోంది. గత ఎన్నికల్లో వైసిపిలో గెలిచిన పలువురు కార్పొరేటర్లు టిడిపి బాట పడుతున్నారు. మేయర్ స్రవంతి, ఆమె భర్త జయవర్ధన్ టిడిపిలో చేరడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంఎల్ఎ కోటంరెడ్డి సోదరులు మాత్రం ససేమిరా అంటున్నట్లు తెలిసింది. అందరిని పార్టీలోకి ఆహ్వానించినా ముగ్గురు కార్పొరేటర్లకు మాత్రం నో ఎంట్రీ అంటున్నట్లు సమాచారం. పార్టీ సీనియర్ నేతలు నారా లోకేష్, మంత్రి పి.నారాయణ చుట్టూ తిరిగినా శ్రీధర్‌రెడ్డి ఓకే చెప్పందే జరిగే పరిస్థితి లేకపోవడంతో ఏం జరుగుతుందో చూడాల్సి ఉంది.

మేయర్‌కు ఎదురు దెబ్బ..!

- ◆భర్త కోర్టులో లొంగుబాటు..14 రోజులు రిమాండ్
- ◆వైసిపి కార్పొరేటర్లు టిడిపి బాట
- ◆మేయర్‌కు 'కోటంరెడ్డి' నోఛాన్స్



స్రవంతి, మేయర్



జయవర్ధన్, మేయర్ భర్త

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు కార్పొరేషన్‌లో పోర్జరీ కేసు వ్యవహారం ఇప్పుడు తారా స్థాయికి చేరింది. మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ ప్రమేయం పై అనేక అనుమానాలున్నాయి. వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరడానికి సిద్ధమయ్యారు.ఇది కుదరలేదు. కేసు నుంచి బయటపడడానికి ముందస్తు బెయిల్ కోసం మూడు నెలలు ప్రయత్నాలు చేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్లారు. అక్కడా చుక్కెదురైంది. కొన్ని రోజులు విజయవాడలోనే మకాం పెట్టారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మంత్రి పి.నారాయణను పలుమార్లు కలిసినట్లు తెలిసింది. ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో మాట్లాడుకోవాలని, అయన ఓకే అంటేనే లేదంటే లేదని తేల్చిచెప్పినట్లు సమాచారం. మేయర్ అనేక సార్లు ప్రయత్నాలు చేసినా కోటంరెడ్డి సోదరులు దగ్గరకు రానివ్వలేదని తెలిసింది. వైసిపి నుంచి టిడిపిలో చేరుతున్న కార్పొరేటర్ల పట్ల ఎంఎల్ఎ సానుకూలతగా ఉన్నప్పటికి ముగ్గురు కార్పొరేటర్లు, మేయర్ విషయంలో మాత్రం ససేమిరా అంటున్నట్లు తెలిసింది. మేయర్ స్రవంతి ఎస్‌టి మహిళ, ఆమె భర్త శ్రీధర్‌రెడ్డికి నమ్మినబంటు ఒకప్పుడు. వీరికి కార్పొరేటర్ టికెట్‌తోపాటు, మేయర్ పదవి రావడానికి శ్రీధర్‌రెడ్డి కీలకం. ఆయన పార్టీ మారినప్పుడు ఆయనతోనే ఉంటానని చెప్పి, వైసిపిలోకి వెళ్లారు. కొందరు కార్పొరేటర్లు స్నేహంగా ఉండి, వైసిపిలో చేరి ఆయన పట్ల దురుసుగా మాట్లాడడంతోపాటు, మానసికంగా ఇబ్బందులు పెట్టారని శ్రీధర్‌రెడ్డి ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. తాను ఇంత సాయం చేస్తే, ఘోరంగా మోసం చేశారని మనస్తాపం చెందినట్లు సమాచారం. అందుకే ఎవరు చెప్పినా ఆ ముగ్గురు కార్పొరేటర్లు, మేయర్‌ల పట్ల శ్రీధర్‌రెడ్డి వైఖరి మారడం లేదు. ఇక పోర్జరీ కేసుల్లో వీరు కీలకంగా మారడంతో శ్రీధర్‌రెడ్డి వీరిని దగ్గరకు రానివ్వడం లేదు. మార్టిగేజ్ పోర్జరీ సంతకాల కేసులో నలుగురు ఉద్యోగులు, మేయర్ భర్త జయవర్ధన్, ప్రయివేటు ఇంజినీర్ దిలీప్‌కుమార్, శివకృష్ణలు ఉన్నారు. ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. ఇప్పుడు జయవర్ధన్ వంతు వచ్చింది. టిడిపిలో చేరితే కేసు నుంచి బయటపడతారని అందరూ భావించారు. రెండు జరగక పోవడంతో ఆయనే స్వయంగా కోర్టులో లొంగి పోయారు. విచారణలో ఏయే నిజాలు బయటకొస్తాయో చూడాలి.

మేయర్ 'స్రవంతి' పరిస్థితి ఏమిటి...?

నెల్లూరు నగర కార్పొరేషన్ మేయర్‌గా తొలిసారి గిరిజన మహిళకు అవకాశం వచ్చింది. అంతా సచావుగా సాగుతోన్న సమయంలో రాజకీయ నిర్ణయాలతో ఒక్కసారిగా మేయర్ పరిస్థితి గందరగోళంగా మారింది. ఆమె ప్రస్తుతం వైసిపికి దూరమైంది. టిడిపికి దగ్గర కావడానికి ప్రయత్నాలు చేస్తుంది. అటు, ఇటు కాకుండా పోయింది. కార్పొరేషన్‌లో ఆమె మాట వినేవారు లేరు. ప్రభుత్వ కార్యక్రమాల్లో మేయర్ హోదాలో పాల్గొంటున్నారు. నేనూ ఉన్నానని చెప్పుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారికంగా మేయర్ పదవి ఉన్నప్పటికీ పవర్ మాత్రం కనిపించడం లేదని తెలుస్తోంది. మేయర్ అయినప్పటి నుంచి భర్త చాటు భార్యగా మెలిగిన ఆమె ప్రస్తుతం ఒంటరిగా తిరుగుతున్నారు. భర్తకు తోడుగా లేరు. కార్పొరేటర్లు ఒక్కరు కూడా ఆమెకు అనుకూలంగా లేరు. ఇలాంటి పరిస్థితి మేయర్‌కు వస్తుందని ఎవరు ఊహించలేదని చర్చించుకుంటున్నారు. కోటంరెడ్డి సోదరులు సానుకూలంగా స్పందిస్తే తప్ప ఆమె రాజకీయ భవిష్యత్తుపై ఏం జరుగుతుందోననే ఆందోళన నెలకొంది. ఏం జరుగుతుందో చూడాలి.

'విశాఖ స్టీల్' ప్రయివేటీకరణకు కేంద్రం కుట్ర

సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా మంగళవారం ఆర్‌టిసి బస్టాండ్ వద్ద సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు, నగర రూరల్ కార్యదర్శులు జి. నాగేశ్వరరావు, కె.నైర్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందన్నారు. మూడు బ్లాస్ట్ ఫర్నేష్ లలో ఒకటి మూతపడగా, ఇప్పుడు మరో బ్లాస్ట్ ఫర్నేషన్ మూసేశారన్నారు.. గతంలో విశాఖ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం 73 లక్షల టన్నులు ఉండగా, గత ఏడాది 45 లక్షలకు మాత్రమే ఉత్పత్తి చేశారన్నారు. కావాలనే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నష్టాల్లో కి నెట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. దేశంలోని అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత గనులు ఉన్నాయన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు లేవన్నారు. రాష్ట్ర అతిపెద్ద భారీ పరిశ్రమ. అనేకమంది భూములు త్యాగం చేసి, 32 మంది ప్రాణాల బలిదానంతో విశాఖ స్టీల్ సాధించుకున్నామన్నారు. అటువంటి ఈ పరిశ్రమను మూత వేసే దానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అడుగులు వేయడం దుర్మార్గమన్నారు. టిడిపి ఎన్నికలకు ముందు విశాఖ స్టీల్ ప్లాంట్ ను పూర్తి సామర్థ్యంతో నడిపించడానికి హామీ ఇచ్చిందన్నారు. ఇప్పుడు ఇక్కడ రాష్ట్రంలో అధికారంలోకి ఉండటం, ఎన్ డి ఏ లో భాగస్వామ్యంగా ఉందన్నారు. టిడిపి ప్రభుత్వం మద్దతు తోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నడుస్తుం దన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపించేందుకు చర్యలు తీసుకొని, సొంత గనులు కేటాయించి విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించేందుకు చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడ తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు కె. పెంచల నరసయ్య, అల్లాడి గోపాల్, సురేష్, కొండా ప్రసాద్, మురళి, నివాస్, నాగిరెడ్డి ఉన్నారు.

విశాఖ స్టీల్‌ను పరిరక్షించుకోవాలి

కందుకూరు :విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించాలని ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద మోహన్ అన్నారు. స్థానిక కోటారెడ్డిభవన్‌లో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు మురళి అధ్యక్షతన విలేకర్ల సమావేశ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విశాఖ ఉక్కు పరిరక్షణ వేదిక విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించాలని రాస్తారోకో చేస్తున్న ప్రతి ఏరియాలో పోలీసులు జొరబడి వారిని అరెస్టు చేయటం సరికాదని అన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలే తిరిగి ఈ ప్రభుత్వం చేస్తే ఉద్యమ కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు. నాయకులు నత్తా రామారావు, కోటేశ్వరరావు, ఉప్పుటూరు మాధవరావు ఉన్నారు.

మేయర్ భర్త జయవర్ధన్‌కు

14 రోజులు రిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి భర్త భయవర్ధన్ మంగళవారం నెల్లూరు కోర్టులో లొంగిపోయారు. నెల్లూరు కార్పొరేషన్‌లో మార్టిగేజ్ రిలీజ్ విషయంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి. ఇందులో ప్రధాన నిందితులుగా ఉన్న జయవర్ధన్ గత కొంత కాలంగా తప్పించుకు తిరుగుతున్నారు. మూడు నెలలుగా ఈ కేసు కొనసాగుతోంది.2019 నుంచి మార్టిగేజ్ ఇప్పిస్తామని చెప్పి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసుకు సంబంధించి ఏడుగురిపై ఇప్పటికే కేసు నమోదు చేశారు. ఇద్దరు కార్పొరేషన్ ధికారులు, ఇద్దరు ప్రయివేటు వ్యక్తులు, మరో ఇద్దరు ప్రయివేటు ఇంజినీర్లతోపాటు మేయర్ భర్త జయవర్ధన్ ఉన్నారు. ఇప్పటికే ముగ్గురిని పోలీ సులు అరెస్ట్ చేశారు. ఈ కేసు నుంచి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు, సుప్రీం కోర్టుకు జయవర్ధన్ వెళ్లారు. బెయిల్ మంజూరు చేయలేదు. జయ వర్ధన్ మంగళవారం నెల్లూరు నగరంలోని 4వ అదనపు కోర్టులో లొంగిపోయారు. ఆయనకు 14 రోజులు రిమాండ్ విధించారు. నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. మిగిలిన వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. వైసిపి నుంచి కొందరు కార్పొరేటర్లు సంబంధాలున్నాయనే ప్రచారం సాగుతోంది. ఏం జరుగుతుందో చూడాలి.

కులగణన చేపట్టాలి : సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు

కులగణన చేపట్టాల్సిన అవసరముందని సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య అన్నారు. బుధవారం కందుకూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీహార్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అనుమతించనప్పటికీ కుల గణన జరిపి దాని వివరాలు సెప్టెంబరు 2న బాహ్య ప్రపంచానికి తెలియజేసిందన్నారు.

నిమజ్జనం ప్రదేశాల్లో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని స్వర్ణాల చెరువు గణేష్ ఘాట్, పెన్నా నది తిక్కన ఘాట్ ల వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా వంద మంది పారిశుధ్య కార్మికులను మూడు షిఫ్టులలో నియమించి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య తెలిపారు. మంగళవారం ఆయన నిమజ్జనం ఘాట్ ల వద్ద జరుగుతున్న పారిశుధ్య పనులను సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ వరద సహాయక చర్యల్లో నగర పాలక సంస్థ నుంచి 325 మంది కార్మికులు ప్రత్యక్షంగా పాల్గొని సేవలందిస్తున్నారని తెలిపారు.

చాకలి ఐలమ్మ, రామకృష్ణలకు నివాళి

ప్రజాశక్తి -నెల్లూరు :నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో చాకలి ఐలమ్మ, విద్యుత్ ఉద్యమంలో అశువులు బాసిన సత్తెనపల్లి రామకష్ణ వర్ధంతి కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సభకు నేరెళ్ల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. తొలుత చాకలి ఐలమ్మ, సత్తనపల్లి రామకష్ణ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రేగులగుంట అంకయ్య మాట్లాడుతూ 50 ఏళ్లు నిండిన రజకులకు వద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని 200 యూనిట్లు లాండ్రీ షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రజక ఆదరణ పథకం ద్వారా వత్తిదారులకు వత్తి పరికరాలు అందించాలన్నారు. రజక అభివద్ధికి సంక్షేమ కార్పొరేషన్ను విధి విధానాలు రూపొందించి రాష్ట్ర బడ్జెట్లో బీసీ కార్పొరేషన్ కు కేటాయించిన నిధులను రజక అభివద్ధి సంక్షేమమునకు ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మదేవి వేదవతమ్మ మరియు ఓడూరు వెంకట కష్ణయ్య పొట్టే పాలెం సుధాకర్ కొత్తకోట వెంకటేశ్వర్లు దేవరకొండ వెంకటేశ్వర్లు బొప్పరాజు వెంకటేశ్వర్లు పందేటి సురేంద్ర పాల్గొన్నారు.



ఐలమ్మ, రామకృష్ణల చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

నైతిక విలువలు నేర్పాలి : సిఐ

ప్రజాశక్తి-కందుకూరు : తల్లిదండ్రులు తమ పిల్లలకు నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరముందని కందుకూరు సిఐ కె వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం రాత్రి పలు వినాయక మండపాల కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. పెద్ద బజార్ లోని యూత్ వినాయక విగ్రహం వద్ద కమిటీ వారు సిఐ, ఎస్ఐని సన్మానించారు. వినాయక మండపాల వద్దకు విచ్చేసిన భక్తులకు సమాజంలో జరుగుతున్న విష యాలను గురించి అవగాహన కల్పించారు. పిల్లలను డబ్బుతో పాటు, నైతిక విలువలతో పెంచాలని తల్లిదండ్రులకు తెలిపారు. తల్లిదండ్రులు ఎలా పెంచితే పిల్లలు కూడా అలా పెరుగుతారని తల్లిదండ్రులకు సూచించారు. పట్టణ ఎస్ఐ ఎడ్వర్డ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కల్వర్టు ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని ఓగూరులోని ఆదిఆంధ్ర కాలనీ రాకపోకలకు నిర్మించిన కల్వర్టును కొంతమంది టిడిపి నాయకులు పట్టపగలు జెసిబిలతో ధ్వంసం చేశారని, ఇది దారుణమని కందుకూరు నియోజకవర్గ వైసిపి నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. గతంలో పంచాయతీ అధికారుల ఫర్మిషన్ తోటి మండల అభివద్ధి అధికారి ఇరిగేషన్ ఏఈల అనుమతితో కాలనీవాసుల రాకపోకలకు నిర్మించిన కల్వర్టును ధ్వంసం చేసిన టిడిపి నాయకులు అల్లం రాధయ్య ,అల్లం వెంకటేశ్వర్లు ,చల్లా కొండయ్య ,కంద్రా హరిబాబు లపై తగు చర్యలను తీసుకోవాలిని ప్రకటనలో కొరారు.

ముంపు ప్రాంతాల్లో ఎంఎల్‌సి 'కంచర్ల' పర్యటన

ప్రజాశక్తి-కందుకూరు : విజయవాడలోని 30వ డివిజన్ బుడమేరు వాగు, కోడూరు వారి వీధి, ముంపునకు గురైన ప్రాంతాలను ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మంగళ వారం పరిశీలించారు. వరద ముప్పునకు గురైన ఇళ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం నుంచి అందవలసిన సహాయ సహకారాలు అందుతున్నాయా లేవా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ధైర్యం చెప్పి అధికారులను వీలైనంత త్వరగా నష్టపరిహారాన్ని అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ కొరారు. పారిశుద్ధ కార్మికులు చేపడుతున్న పనులను పరిశీలించి వారిని అభినందించారు.



ఉత్సాహంగా ఉట్టి మహోత్సవం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని కోడూరులో యువత ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఉత్సాహ భరితం గా ఉట్టి మహోత్సవ కార్యక్రమం జరిగింది. యువత ఆ ధ్వర్యంలో ఏర్పా టు చేసిన వినాయక విగ్రహ మండ పం వద్ద యువకులు ఉట్టి ఉత్సవాన్ని వైభవంగా నిర్వ హించారు. పోటాపోటీగా యువకులు ఉట్టి కొట్టడంలో ఉత్సాహం చూపారు. గ్రామంలో ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. . విజయ్ కుమార్, వేళపాలెం రో హిత్ రెడ్డి, కుల్లూరు వెంకట రమణయ్య, సురేష్, ఆకాష్, ఎద్దాని మస్తానయ్య ఉన్నారు.

ప్రతిభావంతులకే మెడికల్ సీట్లు కేటాయించాలి

జిఒ నెంబర్ 107, 108లను రద్దు చేయాలి - ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి-నెల్లూరు

అన్ని ప్రభుత్వ కళాశాలల్లో మెడికల్ సీట్లు ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కోసం కేటాయించాలని, అలా కాకుండా సెల్ఫ్ ఫైనాన్సింగ్ ఎన్. ఆర్. ఐ కేటగిరీలను ఏర్పాటు చేసి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీట్లు అమ్ముకోవడం వలన ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం విడుదల చేసిన జివో 107,108లను తక్షణమే రద్దు చేయాలని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు ఒక లెటర్‌ను అందజేసినట్లు ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కమిటీ ఒక ప్రకటన విడుదల చేసినట్లు ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టరు ఎం.వి.రమణయ్య పేర్కొన్నారు. గత ప్రభుత్వం 19 జూలై 2023 న విడుదల చేసి జీవోలు 107 108 ప్రకారం కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 50 శాతం మెడికల్ సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ విద్యార్థులకు కేటాయించాలని, ఆ కేటగిరిలో ఒక్కొక్క విద్యార్థి నుండి సంవత్సరానికి రూ.12 లక్షల రూపాయలు, ఎన్‌ఆర్‌ఐ కేటగిరీలో ఒక్కొక్క విద్యార్థి నుండి రూ.20 లక్షలు వసూలు చేయాలని నిర్ణయించిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 17 కొత్త మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తోందని, అందులో 5 మెడికల్ కాలేజీలు 2023-2024 విద్యా సంవత్సరం నుండి తరగతులు మొదలైయ్యాయన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణ వ్యయంలో 60 శాతం వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం, 40 శాతం వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తోందని ప్రకటించిందన్నారు. ఈ క్రమంలో మన రాష్ట్రం మినహా భారతదేశంలోని అన్ని ప్రభుత్వ కొత్త మెడికల్ కళాశాలలు పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన సీట్లను కేటాయిస్తున్నాయని ప్రభుత్వానికి తెలియజేసింది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన జీవో 107 108 లను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేటికి ఆ హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా కొత్తగా ప్రతిపాదించిన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కార్యకలాపాలను వేగవంతం చేసి, జీవోలను రద్దు చేయాలని కోరారు.

ఎసి మార్కెట్ వ్యాపారుల దాతృత్వం

వరద బాధితులకు 30 టన్నుల కూరగాయలు

ప్రజాశక్తి-నెల్లూరు :విజయవాడ వరద బాధితులకు అండగా నగరంలోని ఎసి కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు నిలిచారు. మంగళవారం వరద బాధితులకు అండగా 30 టన్నుల కూరగాయలను లారీలల్లో తరలించారు. ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ కూరగాయలు తీసుకెళ్తున్న లారీలకు జెండా ఊపి లాంఛనంగా పంపించారు. విజయవాడ వరద బాధితులకు అండగా 30 టన్నుల కూరగాయలను పంపిస్తున్న ఏసీ కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రామయ్య, లక్ష్మయ్య, షేక్ అజీజ్, ముక్కం నాగేశ్వరరావు, తాతిరెడ్డి, జనార్ధన్, సురేష్, లక్ష్మణ్,గయాజుద్దీన్ ,వెంకటేశ్వర్లు,రాజు మరియు ఏసీ కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.




జెండా ఊపి వాహనాన్ని పంపిస్తున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

ఆక్రమణలు తొలగించండి..

ప్రజాశక్తి-కందుకూరు


మండలంలోని ఓగూరులో ఎస్‌సి కాలనీలో వాస్తవాలను పరిశీలించి అక్కడ నెలకొన్న ఆక్రమణలను తొలగించాలని పలువరు టిడిపి నాయకులు సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఓగూరులో ఎస్‌సి కాలనీ వద్ద తూము విషయంలో జరుగుతున్న వివాదంపై వారు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. తూము విషయంలో వైసిపి నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని వాస్తవాలను దాచిపెట్టి, రాజకీయ రంగు పులిమేందుకు ప్రయత్నించడం వైసిపి నేతలకే చెల్లిందన్నారు. వాస్తవానికి 30 ఏళ్ల కిందట కాలనీ ఏర్పడినప్పుడు రాకపోకల కోసం 20 అడుగుల వెడల్పుతో విశాలంగా రోడ్డు ఏర్పాటుచేసి, సీసీ రోడ్డు నిర్మించారన్నారు. 30 ఏళ్లగా కాలనీవాసులు అందరూ ఎలాంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా ఉంటుంటే, గ్రామ వైసిపి నాయకుడు చీమల వెంకటరాజాకు కన్నుకుట్టి, కాలనీవాసుల మధ్య గొడవలు సష్టించేందుకు కుట్ర పన్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం(2023)లో, కాలనీకి ఉత్తరం వైపుగా వెళ్లే చెరువు వాగును ఆక్రమించి, దానిపై రోడ్డు , తూము అక్రమంగా నిర్మించారని చెప్పారు. వర్షాలు కురిసి, వాగులో నీటి ప్రవాహం ఎక్కువైనప్పుడు, ఆ నీరు చెరువులోకి వెళ్లే మార్గం లేక కాలనీలోకి వచ్చే ప్రమాదం ఉండడంతో, తామంతా వాటి నిర్మాణ సమయంలోనే తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్ని కాలనీవాసులు గుర్తుచేశారు. తూము నిర్మాణం వద్దంటూ రైతులే అప్పట్లో అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. కానీ వైసీపీ నేత చీమల వెంకటరాజా, అవేమీ పట్టించుకోకుండా తూము ఏర్పాటు చేశారని కాలనీవాసులు చెప్పారు. తాజా ఘటనలో తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసులు, కాలనీవాసులు డొక్కా రూబెన్, పోలిపోగు వాసుదేవ్, సింగయ్య, కరేటి ప్రభాకర్, కోట కోటేశ్వరరావు, చిరంజీవి, కొండయ్య, రాయపాటి బాబురావు, పోలిపోగు మాల్యాద్రి, రావినూతల చిన్న, కోట మధు, రాయపాటి పుల్లయ్య, పోలిపోగు వెంకట్రావు, గద్దె అశోక్, లక్కెనబోయిన కోటేశ్వరరావు, బాణాల మరియదాసు ఈ ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ తిరుమణిశ్రీ పూజకు మంగళవారం ఇదే విషయంపై అర్జీ రూపంలో ఫిర్యాదు చేశారు.



సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

నవధాన్యాలతో భూసారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :నవధాన్యాలను ఉపయోగించడం ద్వారా భూసారం పెరగడమే కాకుండా పంటలు సమృద్ధిగా పండి రైతులకు ఆదాయం చేకూరుతుందని వ్యవసాయ శాఖ సహాయ సంచలకులు రాజకుమార్ సూచించారు. మంగళవారం. మండలంలోని నరుకూరు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయంపై ప్రత్యేక సమావేశం జరిగింది. మండల వ్యవసాయ అధికారి శిరీషా రాణితో ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ నవధాన్యాలలో పెసర, పిల్లి పెసర, జీలగ, జనుము, మొక్కజొన్న, జొన్న, ఆముదం, ఉలవలు, అలసందులు కలిసిన ఉప పోషకాలు ఉంటాయని తెలిపారు. సమావేశంలో విఏఏ నిరీష, మాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య, రైతులు అన్నం దశరశరామయ్య, మారు బోయిన లక్ష్మీనారాయణ, పోతు పెంచలయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

సంక్షేమ పథకాలకు రుణాలు మంజూరు

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తప్పని సరిగా బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమితి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల శాఖ ద్వారా ఏర్పాటు చేసిన క్లస్టర్ లకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో పి.ఎం.ఇ. జి.పి పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆయన చెప్పారు. ఎల్.డి.ఎం ప్రదీప్ కుమార్,రిజర్వ్ బ్యాంకు ఏ.జి.ఎం హనుమ కుమారి, నాబార్డ్ డి.డి.ఎం బాబు,వ్యవసాయ శాఖ జె. డి సత్య వాణ్ణి, పశుసంవర్ధక శాఖ జె. డి కోటేశ్వరరావు, మత్స్య శాఖ జె. డి నాగేశ్వరరావు,చేనేత శాఖ ఏ.డి వరప్రసాద్, ఎస్.బి.ఐ ప్రతినిధి శ్రీనివాసరావు, ఏ.పి.జి.పి బ్యాంక్ ప్రతినిధి మోహన్ రెడ్డి, కెనరా బ్యాంక్ ప్రతినిధి రవీంద్ర నాధ్, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లూరు : గర్భిణులు, బాలింతలు కిషోర్ బాలికలు పోష కాహారం తీసుకుంటేనే ఆరోగ్యం మెరుగు పడుతుందని, రోగాలను తట్టుకునే రోగ నిరోధక శక్తి పెరుగు తుందని అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. గుడ్లూరు మండలం, మొగుళ్లూరు మినీ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టి కాహార మాస ఉత్సవాలు మంగళ వారం నిర్వహించారు. బసిరెడ్డి పాలెం, చెంచు రెడ్డి పాలెం, చిన్న లాటరీపి, పేద లాటరీపి, రాళ్లపాడు అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.



గణేశ్ ఉత్సవాల్లో 'పిడికిటి'

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని కొత్తపాలెం కష్ణ బలిజ సంఘం యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజు మంగళవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పిడికిటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఏడాది కష్ణ బలజ సంఘం వారు ఎంతో భక్తి శ్రద్ధలతో ఐక్యమత్యంగా కలిసి వినాయకుడిని ఏర్పాటు చేసుకొని ఘనంగా పండుగను నిర్వహించుకుం టున్నారన్నారు. కష్ణ బలిజ సంఘం కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



నెల్లూరులో ట్రాఫిక్ మళ్లింపు : డిఎస్‌పి

ప్రజాశక్తి -నెల్లూరు

గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎక్కువ సంఖ్యలో విగ్రహాలను ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద గల గణేష్ ఘాట్ కు భక్తులు తీసుకురానున్న నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర డిఎస్పి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గణేష్ నిమజ్జ నేపథ్యంలో జన్నవాడ వైపు వెళ్ళే మార్గంలో 11.09.2024 మధ్యాహ్నం 2.00 గంటల నుండి 12.09.2024 ఉదయం వరకు ట్రాఫిక్ మళ్లీస్తున్నట్టు తెలిపారు. నేటి మధ్యాహ్నం 2.00 గంటల నుండి 12.09.2024 ఉదయం వరకు, కె.వి.ఆర్ పెట్రోల్ బంక్, పొదలకూరు రోడ్ పాత మున్సిపల్ ఆఫీస్ నుండి జొన్నవాడ వైపునకు వెళ్ళే మార్గంలో వాహనాలను పూర్తిగా నిషేధిస్తున్నామన్నారు. జొన్నవాడ వైపు వెళ్ళే వాహనదారులు కోవూరు మీదుగా బుచ్చి వైపు నుండి ప్రయాణించాలన్నారు.

47, 48 డివిజన్ల సిపిఎం శాఖా మహాసభ



ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం నగర కమిటీ పరిధిలోని నారాయణరావుపేటలోని గుప్తా పార్కు ప్రాంతంలో మంగళవారం 47,48వ డివిజన్ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభ ప్రారంభానికి ముందు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్థానిక గుప్తా పార్కు సెంటర్లో అరుణ పతాకాన్ని నగర సిపిఎం సీనియర్ నేత పి చంద్రారెడ్డి ఆవిష్కరించారు. మహాసభ కార్యక్రమానికి జి సురేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, చంద్రారెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రజల ఐక్యతను కాపాడేందుకు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఆ దిశగా కలిసి వచ్చే వారందరిని కలుపుకొని రానున్న కాలంలో పోరాటాలు చేస్తామన్నారు.

నూతన కమిటీ ఎన్నిక :

ఈ మహాసభ ఎ.శ్రీనివాసులును 47, 48 డివిజన్ల శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మహాసభకు పరిశీలకులుగా నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు వ్యవహరించారు. మహాసభలో శాఖ సభ్యులు టి.చిన్నయ్య, పి.హరిబాబు, జి.సురేష్, టి.ఈశ్వరయ్య, కటారి బాబు, టి.కొండయ్య, పి.చిన్న సుబ్బరాయుడు, ఏ ప్రసాద్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అందని 108 సేవలు



ప్రజాశక్తి-మర్రిపాడు : గంటపాటు 108 సేవలు అందక పోవడంతో చింతలూరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు మేరకు.. మండలంలోని ఇర్లపాడు గ్రామానికి చెందిన మహిళ చింతలూరు వెంకమ్మ అనారోగ్యానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లింది. స్పందించిన గ్రామస్తులు వెంటనే ఆమెను వైద్యశాలకు తీసుకెళ్లేందుకు 108 ఫోన్ చేస్తే ప్రధాన కార్యాలయంలో కాల్ రిసీవ్ చేసుకొని డ్రైవర్ మీకు కాల్ చేస్తాడని చెప్పి గంటపాటు ఎటువంటి స్పందన రాలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను ఆటోలో వైద్యశాలకు తరలించారు. ప్రమాదంలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం 108 సర్వీస్ ను ప్రారంభిస్తే కాల్ సెంటర్ వాళ్లు వాహనం వస్తుందని ఎక్కడ ఏమిటి నిజమేనా అని నిర్ధారణ చేసుకొని వాహనం వచ్చేటప్పటికీ ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు అంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఆదుకోవాల్సిన ఉన్నటువంటి 108వాహనం ద్వారా మెరుగైన వైద్యసేవలు అందించాలని గ్రామస్తులు కోరారు.

మంత్రి ఆనంతో కాకర్ల విస్తృత పర్యటన



ప్రజాశక్తి-ఉదయగిరి

విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎకు కేటాయించిన 7వ డివిజన్తో పాటు పక్కనున్న డివిజన్ ప్రాంతాల్లో కూడా బాధితులకు అందాల్సిన సహాయాన్ని అధికారులతో కలిసి వరద బాధితుల ఇళ్లను పరిశీలించి వారి నష్టాన్ని అధికారులతో అంచనాలు వేయించారు. వారితో పాటు గుంటూరు ఈస్ట్ ఎంఎల్ఎ మహమ్మద్ నజీర్ అహ్మద్, విజయవాడ ఈస్ట్ ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్ కుమారుడు గద్దె క్రాంతికుమార్తో కలిసి నీట మునిగిన ప్రాంతాలను ఇంటింటికి పర్యటించి నీటిని తోడుతున్న ప్రదేశాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. నియోజకవర్గం టిడిపి ప్రధాన కార్యదర్శి ప్రతినిధులు మాలేపాటి చైతన్య, ఐఎన్టియుసి సెక్రెటరీ సూర్యకుమారి, డివిజన్ ప్రెసిడెంట్ పడమటి సతీష్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పెనుగొండ శ్రీనాథ్ రోశయ్య, ఎస్సిసెల్ వైస్ ప్రెసిడెంట్ దొమకొండ రవికుమార్, మాజీ ఆర్గనైజర్ దొమకొండ రత్నాకర్, జనరల్ సెక్రెటరీ చేపాకుల శ్రీనివాస్, మహిళాప్రెసిడెంట్ కోట శివలక్ష్మి పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.లక్ష విరాళం



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వీర రాఘవ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అధినేత బచ్చు వీరాస్వామి, వారి కుటుంబసభ్యులు కావలి రెడ్క్రాస్కు విజయవాడ వరద బాధితుల సహాయార్థం మంగళవారం లక్ష రూపాయలను విరాళం అందజేశారు. కావలి రెడ్క్రాస్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు అందజేయడానికి ఒక కుటుంబానికి రూ.500 విలువచేసే చీర, జాకెట్, లుంగీ, టవల్, దుప్పటితో కూడిన దుస్తుల కిట్ను సిద్ధం చేస్తున్నారు. 200 దుస్తుల కిట్ల కోసం వీరాస్వామి, వారి కుటుంబ సభ్యులు ఈ విరాళం అందజేశారు. రెడ్క్రాస్ బాధ్యులు రవిప్రకాష్, హరినాథ్ రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రెడ్క్రాస్ నిత్య యోగాసాధన సభ్యులు నెల్లూరు పద్మ 20 కిట్ల కోసం రూ.10వేలు, సోమిశెట్టి సుజాత రూ.2వేలు, గోరంట్ల శ్రీనివాసులు వెయ్యి రూపాయలు అందజేశారు. పలువురు రెడ్క్రాస్ బాధ్యులు రూ.10వేల చొప్పున విరాళాలు ప్రకటించారు.

విద్యుత్ సమస్యను పరిష్కరిస్తాం..

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి సహకారంతో బోగోలు మండలంలోని విద్యుత్ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామని మండల విద్యుత్ శాఖ అధికారి నాగూర్ వల్లీ తెలిపారు. బోగోలు మండల విద్యుత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోగోలు మండలంలో 120 ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, ఇప్పటివరకు 40విద్యుత్ స్తంభాన్ని కొత్తవి నిర్మించామని, మిగిలిన విద్యుత్ స్తంభాల పనులు పూర్తి చేస్తామని తెలిపారు. సముద్ర తీర ప్రాంతాలైన జువ్వలదిన్నె పాతకడపాలెం బంగారుపాలెం, కొత్త బంగారుపాలెం గ్రామాల్లో రెండు వరకు వాటిని విద్యుత్ లైన్ మార్పులను తెలిపారు. మండలంలో ఉన్న విద్యుత్ సమస్యలను ఎంఎల్ఎ సహకారంతో తొందరలో పూర్తి చేస్తామని తెలిపారు.

ఉపాధ్యాయులు అలసత్వం వీడాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : విధి నిర్వహణలో ఉపాధ్యాయులు అలసత్వం విడనాడి ఉదయగిరి ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 13వ తేదీలోగా ఇన్స్పైర్ మానక్ సంబంధించిన ప్రాజెక్టులను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. మనబడి మన భవిష్యత్తు పరిధిలోని పాఠశాలల హెచ్ఎం అకౌంట్ సంబంధించిన బ్యాంక్ స్టేట్మెంట్ను రేపటి సాయంత్రంలోగా కార్యాలయంలో అందజేయాలన్నారు.

500 మందికి అన్నదానం

ప్రజాశక్తి-అనంతసాగరం : సోమశిల ప్రాజెక్టులో మంగళవారం నాలుగో రోజు గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సోమశిల మాజీ సర్పంచ్ ఉప్పల విజయకుమార్ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యనిర్వాహకులు జంజం నారాయణ ఉప్పల విజయ్కుమార్ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు నరేష్ యాదవ్, అబ్దుల్ రహమాన్, సుంకర వెంకటసుబ్బయ్య, శానంబోయిన పెంచలయ్య, కత్తి అనిల్, గుడిపాటి రవి, తదితరులు పాల్గొన్నారు.

నోషనల్ నెంబర్పై అక్రమ రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-బిట్రగుంట : నోషనల్ నెంబర్పై అక్రమ రిజిస్ట్రేషన్ చేసి పాస్బుక్లను ఇచ్చారని కడనూతల గ్రామానికి చెందిన పైడి ప్రసాద్, ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డికి తహశీల్దార్ సురేష్ బాబుకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడనూతల గ్రామంలో అల్లిమడుగు గ్రామ సర్వే నెంబర్ 840-1 లో8బి89 ఎకరాల పట్టా భూమి ఉందన్నారు. అందులో కొంత బొంతరాయి గనుల కిందకి పోగా అందులో 1 20 సెంట్ల భూమి 10 సంవత్సరాల క్రితం రిజిస్ట్రేషన్ అయిందని, అదే సర్వే నెంబర్లు 3-50 సెంట్ల భూమిని ప్రభుత్వం 30 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు కట్టించిందని తెలిపారు. జాతీయ రహదారి 4 లైను 6 లైను కింద 1-50 సెంట్లు భూమి రోడ్డు విస్తరణ కింద పోయిందని, కొంత స్థలం రాములవారి దేవాలయానికి పోయిందని తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా నివాసం ఉంటున్న వారికి నష్టపరిహారం కూడా చెల్లించారని, ఆ స్థలం 150 సంవత్సరాల నుంచి ఖాళీగా ఉందని తెలిపారు. అడంగల్ వన్బీలో అడపాల వెంకట కృష్ణారెడ్డి పేరుపై ఉందని, అతను చనిపోయాడని, చనిపోయిన వారి భూమిపై వైసిపి స్థానిక నాయకుడు 2017లో వన్బీ అడంగల్ నోషనల్ నెంబర్ కింద అప్పటి తహశీల్దార్ సహకారంతో రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. 2019 సంవత్సరం చట్టం ప్రకారం నోషనల్ నెంబర్పై రిజిస్ట్రేషన్ అయిన వాటికి ఎంఆర్ఓ పట్టాలు ఇవ్వకూడదని తెలిపారు. బొంతరాయి గనులను పూడ్చివేసి వాటిపై అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్లను వేసి విక్రయిస్తున్నారని ప్రభుత్వం అధికారులు వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. రుణాల కోసం బ్యాంకు లేకపోతే హక్కుదారులు మీరు కాదని ఆ సర్వే నెంబర్లు వేరే వారి పేర్లు ఉన్నాయని తెలిపారు. జిల్లా ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు.

కేన్సర్ రహితమే 'విపిఆర్' లక్ష్యం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కేన్సర్ రహిత కోవూరు నియోజక వర్గంగా చేయడమే విపిఆర్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తూరులో ఉన్న షాదీమంజిల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విపిఆర్ ఫౌండేషన్ కేన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ల క్యాంపునకు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో పాటు కలెక్టర్ ఆనంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్యాంపును ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్లు చేయించుకోవడం వల్ల ముందస్తుగా కేన్సర్ను తెలుసుకొని తగిన వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. ప్రతిఒక్కరూ భయపడకుండా ఈ స్క్రీనింగ్ టెస్ట్లు చేయించుకోవాలని తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది మొత్తం ప్రజలకు ఈ టెస్టులు గురించి అవగాహన కల్పించి ప్రజలకు టెస్టులు చేపించాలన్నారు. ఈ సందర్భంగా



క్యాంప్ను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ

ఎంఎల్ఎ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రచారం చేస్తున్నప్పుడు నియోజకవర్గంలో అనేకమంది కేన్సర్తో బాధపడడం చూసి కేన్సర్ రహిత నియోజక వర్గం బాధ్యత తీసుకోవాలన్నదే తమ ధ్యేయమన్నారు. కేన్సర్ బారిన పడకుండా ముందస్తుగా స్విమ్స్ తిరుపతి హాస్పిటల్ వారి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ స్క్రీనింగ్ టెస్ట్లు చేపించుకోవాలని తెలిపారు. అనంతరం వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కుమారుడు డాక్టర్ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రమాదకరమైన కేన్సర్లైన బ్రెస్ట్ కేన్సర్, సర్వైవల్ కేన్సర్, నోటి కేన్సర్కు సంబంధించి కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ ఫౌండేషన్ తరపున స్క్రీనింగ్ టెస్ట్లో నిర్వహించడం ఎంతోమంది పేదలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డికి ఇటువంటి ఆలోచన రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ పెంచలయ్య, సిమ్స్ డైరెక్టర్ ఆర్ వి కుమార్, డిప్యూటీ మేయర్ రూప్కుమార్ యాదవ్, దువ్వూరు కళ్యాణ్కుమార్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ బాబు,షేక్ ఇంతియాజ్, పముజుల రవి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

లేఅవుట్లలో పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో కొన్ని లేఅవుట్లలో అనుమతులు లేకుండా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారని ఎంఆర్పిఎస్ సీమాంధ్ర అధ్యక్షులు పందిరి సుబ్బయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీ నిమిత్తం మంగళవారం నెల్లూరు నుండి ఆత్మకూరు పట్టణానికి విద్యుత్ శాఖ విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులురెడ్డి వారి సిబ్బందితో హాజరై ఫిర్యాదులో తెలిపిన లేఅవుట్లను పరిశీలించారు. ఫిర్యాదుదారుడు తెలిపిన 10 లేఅవుట్లను పరిశీలించి వాటిలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల వివరాలు, లేఅవుట్ డాక్యుమెంట్లను పరిశీలించారు. ఇక్కడ పరిశీలించిన వివరాలను తమపై అధికారులకు తెలుపుతామని సిఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కార్యక్రమంలోఎంఆర్పిఎస్ సీమాంధ్ర అధ్యక్షులు పందిరి సుబ్బయ్యతో పాటు జిల్లాకు చెందిన ఎంఆర్పిఎస్ నాయకులు పలగల.చిన్నయ్య, నందిపాటి. డానియేల్, తాటిపర్తి.రఘు, షేక్ రియాజ్, మధు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

భారత సేవారత్న అవార్డుకు నవీన్ ఎంపిక



ప్రజాశక్తి-కావలి

గత 10 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న సంఘసేవకులు, లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్కు సోమలరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 14న బెంగళూరులోని బి.ఆర్.అంబేద్కర్ సముదాయంలో భారత సేవారత్న అవార్డు ప్రదానం చేస్తామని సోమలరాజు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్.డి.రాజు తెలిపారు. ఈ సందర్భంగా తాటికొండ నవీన్ మాట్లాడుతూ తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసిన ఎస్.డి రాజుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న రక్తదాతలకు, లైఫ్లైన్ ఫౌండేషన్ సభ్యులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న ఎస్ఐ జిలాని

వాహనదారులు నిబంధనలు పాటించాలని ఆత్మకూరు ఎస్ఐ జిలాని అన్నారు. మంగళవారం పట్టణంలోని సోమశిల సెంటర్లో వాహనాలు తనిఖీ నిర్వహించారు. నిబంధనలను పాటించకుండా వాహనాలు నడపడం వల్ల నష్టపోతారని కుటుంబ సభ్యులు ఇబ్బందుల్లో పడతారని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహన చోదకులు వాహనాలకు సంబంధించిన పత్రాలు తమవెంట ఉంచుకోవాలని వారికి తెలియజేశారు. లైసెన్స్లో లేకుండా వాహనాల నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వారికి హెచ్చరించారు. వారివెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఈసీ మురళికి జాతీయ అవార్డు



ప్రజాశక్తి-ఉదయగిరి : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డుకు స్థానిక ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ విభాగంలో టిఎ ఈసీగా విధులు నిర్వహిస్తున్న తలారి.మురళీకృష్ణ ఎంపికైనట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ 14వ తేదీ బెంగళూరులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనంలో అవార్డును అందజేస్తామన్నారు. మురళీకృష్ణ సేవలను గుర్తించి సోమలరాజు ఫౌండర్, ప్రెసిడెంట్ ఎస్.శివరాజు ఈ అవార్డును ప్రదానం చేయడం జరుగుతుందని ఈ అవార్డు ఆయనకు దక్కడం తమకు ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే బంధువులు, శ్రేయోభిలాషులు, మిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు.

సిసిఆర్ కార్డులు వెంటనే ఇవ్వాలి

- ఎపి కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులకు సిసిఆర్ గుర్తింపు కార్డులను వెంటనే ఇవ్వాలని అన్నివిధాల వారిని ఆదుకోవాలని ఎపి కౌలు రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆ మేరకు వారు మంగళవారం ఆత్మకూర్ తహశీల్దార్ వారి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎపి కౌలు రైతుసంఘం, ఎపి రైతు సంఘం మండల కమిటీల నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో రైతులకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తగుచర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు, కౌలురైతులు నష్టపోతున్నారన్నారు. అప్పుల పాలవుతున్నారని తెలిపారు. కౌలు రైతులకు భూమి యజమాని సంతకాలతో ముడిపెట్టి సిసిఆర్ కార్డులను మంజూరు చేస్తున్నారని అందువల్ల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రావడం లేదన్నారు. వ్యవసాయానికి భరోసా పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఖర్చులు రూ.20వేలు వెంటనే ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వాన్ని



ధర్నా నిర్వహిస్తున్న కౌలురైతుసంఘం నాయకులు

ఏర్పరిచి మూడు నెలల సమయం గడుస్తున్నప్పటికీ ఇంతవరకు సదరు విషయాలపై ఎటువంటి ప్రకటన చేయలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు కౌలు రైతులకు ఖర్చులు వెంటనే వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని, ఈక్రాప్ట్ వాస్తవ సాగుదారులైన రైతులకు వారి పేరుతోనే నమోదు చేయాలని, వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలను ఆపాలని, జిఒ నెంబర్ 22 రద్దు చేయాలని, సోమశిల ప్రాజెక్టు వద్ద దెబ్బతిన్న ఆఫ్రాన్ పనులను త్వరితగతిలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు గంట లక్ష్మీపతి, ఎపి రైతుసంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమోహన్, లక్కు కృష్ణప్రసాద్, కొండా లక్ష్మమ్మ, వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణపై విచారణ

ప్రజాశక్తి-అనంతసాగరం



మండలంలోని బొమ్మవరం గ్రామం చెరువులో ఆక్రమణపై మంగళవారం డిప్యూటీ తహశీల్దార్ గిరీష్, ఆర్ఐ రమేష్, ఇరిగేషన్ ఎఇ ఖాదర్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా 217 సర్వే నెంబర్లో 7 ఎకరాలు గుర్తు తెలియని వ్యక్తులు జామాయిల్ చెట్లు నాటారు. ప్రభుత్వ భూమిలో ఎవరూ మొక్కలు వేయరాదని బోర్డును రెవెన్యూ అధికారులు నాటారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కలువాయి వెంకటేశ్వర్ల రెడ్డి, వార్డ్ మెంబర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో మంగళవారం ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు, బియ్యం, ప్రతినెలా పోస్టాఫీసులో నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో అతిథులుగా విశ్రాంత బిసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఖాదర్ బాషా, విశ్రాంత లెక్చరర్ బి వి రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎంవిఎస్ ప్రసాద రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా పేద పిల్లలను దత్తత తీసుకోని సంరక్షించడం అభినందనీయమన్నారు.

సాయిపేటలో సోషల్ ఆడిట్

ప్రజాశక్తి-కొండాపురం



మండలంలోని సాయిపేట పంచాయతీలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2022 నుండి 2023 మార్చి వరకు జరిగిన ఉపాధి పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ను మంగళవారం నిర్వహించారు. అయితే ఆడిట్ సిబ్బంది డిఆర్పి స్వామి ఏడాది కోటి 13 లక్షల రూపాయల పనులు జరిగాయని, వీటికి సంబంధించి రూ.51 లక్షలు పనులు మాత్రమే కనిపిస్తున్నాయని తేల్చామని తెలిపారు. అలాగే గ్రామంలో పనికి పోకుండా 46మంది వ్యక్తులు మాస్టర్లు వేయించుకొని వేతనాలు తీసుకున్నారని గ్రామసభలో గుర్తించామని తెలిపారు. ఈ నేపథ్యంలో సభలో ఉన్న గుర్రం నరసింహులు ఓరుగంటి సమన్ కుంకు రాజా పనికి పోకుండా వేతనాలు తీసుకున్న వాళ్ల జాబితాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న వల్లూరు వెంకటేశ్వర్లుకు వీరికి భాగవతం జరిగింది. గతంలో కూడా ఇదే సందర్భం వచ్చినప్పుడు ఆయన గొడవ చేశారని గ్రామసభ సవ్యంగా జరగనివ్వడం లేదని తమను చంపుతామంటూ బెదిరిస్తున్నాడని కుంకు రాజా ఓరుగంట సుమన్ కొండాపురం ఎస్ఐ మహేంద్రకు ఫిర్యాదు చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను బయటపెడుతుంటే వాళ్లతో కుమ్మక్కై, తమపైన దాడికి పాల్పడుతున్నారని ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఎస్ఐకు ఫిర్యాదు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఆర్పి నీలకంఠ, సిసి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ధనుంజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక మహాసభలో సమస్యలపై చర్చ

ప్రజాశక్తి-ఉదయగిరి



ఎపి సహకార సంఘం చట్టంలోని పలు సెక్షన్ల కింద భూమి, కౌలు భూమి లేని సభ్యులను గత కొన్ని సంవత్సరాలు నుండి ఎలాంటి లావాదేవులు చరపని సభ్యులను తొలగించడంపై పలు అంశాలపై కొటాలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పర్సన్ ఇన్ఛార్జ్ పి.శ్రీనివాసులు రెడ్డి ముఖ్య కార్యనిర్వహణ కార్యదర్శి ఆర్.పోలయ్య సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధారణ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘ డేటా కంప్యూటరీకరణలో భాగంగా సంఘ సభ్యులు తమ కెవైసి వివరాలుగా ఆధార్ కార్డు, పాన్ కార్డ్, పొలం పట్టాదారు పాస్ బుక్ లేదా 1బి, బ్యాంక్ అకౌంట్ బుక్, నామిని ఆధార్ కార్డు జెరాక్సు కాపీలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు ఫోన్ నెంబర్ను సంఘ కార్యాలయంలో సమర్పించాలన్నారు. వాయిదా మీరిన బాకీలపై చర్యలు తీసుకోడంపై, సంఘ లావాదేవీలు, జమా ఖర్చులు పరిశీలన తదితర అంశాలపై చర్చించారు.

సామాజికసేవలో పగుడుపాడు సొసైటీ

ప్రజాశక్తి-కోవూరు :



సొసైటీ అంటే కేవలం రైతులకు రుణాలు అందించే సంస్థగా కాకుండా సామాజిక సేవలోనూ ఆదర్శంగా నిలిచి జిల్లాలోనే పడుగుపాడు సహకార పరపతి సంఘం మంచి పేరు సంపాదించుకుందని జిల్లా సహకార శాఖ అధికారి జి.గుర్రప్ప అన్నారు. కోవూరులోని శాంతి నగర్లోని సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో మంగళ వారం రెడ్క్రాస్ స్వచ్ఛంద సంస్థ- సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. సొసైటీ పర్సన్ ఇన్ ఛార్జి కట్టా సుబ్రహ్మణ్యం, సొసైటీ సిఇఒ గోవర్ధన్ రెడ్డిలను అభినందిస్తున్నామన్నారు. ఎన్డిఎల్సిఒ సుభాషిణి, రెడ్క్రాస్ సభ్యులు గునుపాటి ప్రసాద్రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణా రెడ్డి, సుభాష్, సంఘం అధ్యక్షుడు సురేష్రెడ్డి, రైతు నేతలు విజయసాయి రెడ్డి, ధనుంజయరెడ్డి, రామ కృష్ణ, మల్లికార్జున్రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చేపల గుంతల్లో చికెన్ వ్యర్థాలను వేస్తే చర్యలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం



మాట్లాడుతున్న మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పొట్టయ్య

మండలంలోని చేపల సాగు చేస్తున్న రైతులు గుంతలలో మాంసం, కోళ్ల వ్యర్థాలను వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పొట్టయ్య హెచ్చరించారు. మండలంలోని మినగల్లులో మంగళవారం చేపల సాగు రైతులు, గ్రామస్తులతో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గత రెండు సంవత్సరాలుగా బుచ్చిరెడ్డిపాలెం మండలంలో మత్స్యశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఎన్నో చికెన్ వ్యర్థాల తరలిస్తున్న వాహనాలను పట్టుకొని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే కొంతమంది చేపల సాగు రైతులు తమకు తెలియకుండానే రహస్యంగా గుంతలలో చికెన్ వ్యర్థాలను వేస్తున్నారని దానివల్ల తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మండలంలోని మినగల్లు గ్రామంలోని దాదాపు 90 ఎకరాలలో చేపల సాగు చేస్తున్నారని ఆ గుంతలో ఎక్కడ చికెన్ వ్యర్థాలు వేయరాదన్నారు. ఇలా చికెన్ వ్యర్థాలు వేయడం వల్ల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని తెలియజేశారు. దానిని దృష్టిలో ఉంచుకొని ఇకపై చేపల సాగు రైతులు గుంతల్లో చికెన్ వ్యర్థాలను వేయరాదని హెచ్చరించారు. ఇలా చికెన్ వ్యర్థాలను వేస్తే లీజులను రద్దు చేస్తామని తెలిపారు. చికెన్ వ్యర్థాలను తరలించే వాహనాలను గుర్తించి గ్రామస్తులు మాచారం అందించాలని కోరారు. మండలాన్ని కోళ్ల వ్యర్థాల నిషేధ మండలంగా మార్చేందుకు ప్రజల సహకారం చాలా అవసరమని తమకు సహరించి కోళ్ల వ్యర్థాల నిషేధానికి చొరవ చూపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో విఆర్ఒ మల్లికార్జున్రెడ్డి, కార్యదర్శి కె.శ్రీనివాసులు, విఆర్ఒ వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ సిబ్బంది రంజిత్, గ్రామస్తులు బాలు, శ్రీనివాసులు, కోటయ్య, శ్రీధర్ రెడ్డి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనవిజ్ఞానవేదిక నాయకులు

బాలికలకు అవగాహన

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం కావలి ట్రంక్ రోడ్డులోని భాష్యం హైస్కూల్లో కౌమార దశలో బాలికలకు వచ్చే శారీరక మార్పులు - సత్సంబంధంగా వారికీ కలిగే లైంగిక వేధింపులు - తీసుకోవాల్సిన జాగ్రత్త"లపై అవగాహనా సదస్సును నిర్వహించారు. జె.వి.వి.పట్టణ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన 6 నుండి 10 తరగతుల విద్యార్థులకు జరిగిన సదస్సును పట్టణ కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్ ప్రారంభిస్తూ, జనవిజ్ఞాన వేదిక ఆశయాలను వివరించారు. శాస్త్రీయ దృక్పథం పెంచి, పర్యావరణ పరిరక్షణ చేయడం, మూఢనమ్మకాల నిర్మూలన కోసం 1988 నుండి జె.వి.వి. పనిచేస్తుందన్నారు. ప్రధాన వక్తగా జెవివి కార్యవర్గ సభ్యురాలు చాకలకొండ శారద బాలబాలికలకు కౌమారదశలో వచ్చే శారీరక, మానసిక మార్పులను గురించి వివరించారు. కౌమారదశ ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, దానిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలలో తగ్గేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కౌమారదశ పిల్లలు తమలో వస్తున్న మార్పులకు భయపడక, తల్లిదండ్రులతో గానీ, ఉపాధ్యాయులతో చెప్పి, అనుమానాలు తీర్చుకుని కౌమారదశను ఆరోగ్యకరంగా అధిగమించాలని తెలిపారు. తమను తాము రక్షించుకునే ప్రయత్నం చేసుకోవాలని, బాలురు కూడా కౌమాదశలో చెడు ప్రభావాలకు లొంగకుండా ప్రవర్తనను మంచి బాటలో మలచుకోవాలన్నారు. ఈ రోజుల్లో సమాజంలో ఆడపిల్లలపై మృగాళ్ల దాడులు పెరిగిపోతూ ఆందోళన కల్గిస్తున్నాయనీ, స్వయం రక్షణా మార్గాలను ఎంచుకుని ఉత్తమ పౌరులు కావాలన్నారు. న్యాయవాది ఐ.సాయిప్రసాద్ 'పోక్సో' వంటి చట్టాలను వివరించారు. రఫీ, జమున, టి.సుబ్బరామ శర్మ తదితర జన విజ్ఞాన వేదిక బాధ్యులు వివిధ అంశాలపై అవగాహన కల్గించారు. భాష్యం హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు తమ పాఠశాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని, సదస్సులో చెప్పిన అన్ని విషయాలను పాటించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. వై.మహాలక్ష్మి, శ్రీలక్ష్మీ, 10వ తరగతి విద్యార్థులు సైన్స్ ప్రబోధగీతం పాడి, ఉపన్యసించారు. వారికి సైన్స్ ప్రబోధిత పుస్తకాలను జెవివి బహూకరించింది.